DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, నవంబర్ 11, 2025

## మిషన్ హెల్తీ సింగరేణి”
# ఉద్యోగుల ఆరోగ్యమే సంస్థకు బలం!

- ప్రాచీన యోగా దినచర్యతో ఆరోగ్య రక్షణకు షణ్ముక శివ చంద్ర ప్రేరణ
- సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాలతో ఆర్జీ-1 ఆర్సిఒఏ క్లబ్‌లో యోగా అవగాహన కార్యక్రమం

7 లో

## కంపెనీ మనుగడకు క్రమశిక్షణే ఆధారం!

- సింగరేణి సుస్థిర భవిష్యత్తు కోసం పని సంస్కృతిని మెరుగుపరచాలని సీఎండీ బలరాం పిలుపు
- సింగరేణిని అంతర్జాతీయ సంస్థగా తీర్చిదిద్దుతున్నాం” - సీఎండీ ఎన్.బలరామ్
- సింగరేణిని విశ్వవ్యాప్తం చేస్తున్న సీఎండీకి ప్రత్యేక ధన్యవాదాలు -ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

8 లో






# బోర్డు పెట్టు.. పైసా పట్టు..

## అయినదంతా అవినీతి బాటే

- ఆ సారు హయాంలో పట్టాల జాతర..
- గిరిజనుల చట్టాలు గిరిజనే తరులకు చుట్టాలయ్యాయి..
- రెవెన్యూ శాఖలో ఇప్పటికి చెరగని అవినీతి మరకలు..
- కోట్ల రూపాయల అక్రమ సంపాదన చేశాదని ఆరోపణలు..
- అన్ని సర్వేల్లో అక్రమ పట్టాలు వెలిశాయి..
- ఆయన ఓ అవినీతిలో ఎగసి పడిన కెరటం..

ఏజెన్సీ 1/70 చట్టానికి విరుద్ధంగా జరిగే ఏ పనినైనా అడ్డుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాల్సిన తాసిల్దార్ అందుకు విరుద్ధంగా వ్యవహరించి రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటైన చట్టాలను అపహాస్యం చేస్తూ రెవెన్యూ శాఖకు అవినీతి మరకలు అంటించి వెళ్ళాడు. ఆయన హయాంలో చేసిన పట్టాలని అవినీతి కట్టల ద్వారానే వెలిశాయని, ఏకంగా గిరిజనుల పట్టాలను గిరిజనేతరులకు పట్టాల మార్పిడి చేశారంటే ఎంతా అవినీతి జరిగిందో స్పష్టమవుతుంది. 314 సర్వే నెంబర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారి నుండి అక్షరాల 13 లక్షల రూపాయలు అవినీతి సొమ్ము తీసుకున్నాడని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎక్కడ ఖాళీ స్థలాలు కనబడిన ప్రభుత్వ భూమి అంటూ బోర్డులు పెట్టడం స్థలానికి సంబంధించిన బాధితులు రాగానే సెటిల్మెంట్ చేసుకోవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. అవినీతిలో ఎగసిపడిన కెరటం పై ప్రత్యేక కథనం.

-మణుగూరు, డిడి9 వార్త

2 లో




## కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

- కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలి
- వచ్చే మూడు,నాలుగు వారాలు అప్రమత్తంగా ఉండాలి..
- రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

10 లో

# మత్తులో మైనర్లు

## విష వలయంలో బాల్యం

- విద్యార్థులే లక్ష్యంగా సిగరెట్ గంజాయి విక్రయాలు
- పాన్ షాప్‌లే అడ్డాలుగా అరాచకం
- భద్రాద్రి లో బాలల భవిష్యత్తు ప్రశ్నార్థకం
- ప్రమాదంలో విద్యార్థుల భవితవ్యం



3 లో

ముద్దుగా పెంచుకున్న పిల్లలు మత్తు కోరల్లో చిక్కుకుంటే తల్లిదండ్రుల గుండెలు పగలక మానవు. ఇంత చిన్న వయసులోనే నశనపదార్థాల వలలో పడుతున్న ఘటనలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. 16 ఏళ్లు కూడా నిండని పసిప్రాయంలో గంజాయి, సిగరెట్, గుట్కాలు ల మత్తులో కునుకులు మరిచిపోతున్న బాలబాలికల దృశ్యాలు ఇప్పుడు సాధారణమయ్యాయి. వారికి ఆ వయసులో ఆ మత్తు పదార్థాల ప్రభావం ఏమిటో తెలియదు. కానీ దాని ఫలితం మాత్రం ఘోరం. ఒకసారి గంజాయి కర్రకు అలవాటు పడితే, దేహం మొత్తం విష వలయం గా మారిపోతుంది. చదువులపై ఆసక్తి తగ్గిపోతుంది. కుటుంబ సంబంధాలు దెబ్బతింటాయి. మత్తులోనే చిన్నతనాన్ని కోల్పోతారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇలా మారిపోతుండడాన్ని చూసి తట్టుకోలేక, చాలా చోట్ల మానసిక ఆవేదనలో మునిగిపోతున్నారు. చాలామంది “మన పిల్ల ఎక్కడ తప్పిపోయాడు?” అన్న ప్రశ్నతో రాత్రింబగళ్లు నిద్రలేక మెలకువతో గడుపుతున్నారు.

భద్రాచలం, డిడి9 వార్త




# బోర్డు పెట్టు.. పైసా పట్టు..

## అయినదంతా అవినీతి బాటే

- ఆ సారు హయాంలో పట్టాల జాతర..
- గిరిజనుల చట్టాలు గిరిజనేతరులకు చుట్టాలయ్యాయి..
- రెవెన్యూ శాఖలో ఇప్పటికి చెరగని అవినీతి మరకలు..
- కోట్ల రూపాయల అక్రమ సంపాదన చేశాడని ఆరోపణలు..
- అన్ని సర్వేల్లో అక్రమ పట్టాలు వెలిశాయి..
- ఆయన ఓ అవినీతిలో ఎగసి పడిన కెరటం..

**ఏజెన్సీ 1/70 చట్టానికి విరుద్ధంగా జరిగే ఏ పనినైనా అడ్డుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాల్సిన తాసిల్దార్ అందుకు విరుద్ధంగా వ్యవహరించి రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటైన చట్టాలను అపహాస్యం చేస్తూ రెవెన్యూ శాఖకు అవినీతి మరకలు అంటించి వెళ్ళాడు. ఆయన హయాంలో చేసిన పట్టాలని అవినీతి కట్టల ద్వారానే వెలిశాయని, ఏకంగా గిరిజనుల పట్టాలను గిరిజనేతరులకు పట్టాల మార్పిడి చేశారంటే ఎంతా అవినీతి జరిగిందో స్పష్టమవుతుంది. 314 సర్వే నెంబర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారి నుండి అక్షరాల 13 లక్షల రూపాయలు అవినీతి సొమ్ము తీసుకున్నాడని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎక్కడ ఖాళీ స్థలాలు కనబడిన ప్రభుత్వ భూమి అంటూ బోర్డులు పెట్టడం స్థలానికి సంబంధించిన బాధితులు రాగానే సెటిల్మెంట్ చేసుకోవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. అవినీతిలో ఎగసిపడిన కెరటం పై ప్రత్యేక కథనం.**

**మణుగూరు, డిడి9 వార్త :** మణుగూరు రెవెన్యూ శాఖలో గతంలో పనిచేసిన తాసిల్దార్ ఓ వైపు తనకు తానే నిజాయితీ పరుడని ప్రచారం చేసుకుంటూ మరోవైపు దొడ్డిదారి రాబడిని రాబట్టడంలో సిద్ధహస్తుడు అని తెలుస్తోంది. సర్వే నెంబర్ 314, 138, 49 ప్రాంతంలో పలుచోట్ల బోర్డులు పాతి లక్షల్లో అవినీతి సొమ్ము రాబట్టుకున్నాడని వాదన బలంగా వినిపిస్తోంది. అయితే ప్రస్తుతం ఆయన బాటలోనే నడుస్తున్న కొందరు రెవిన్యూ శాఖ క్రింది స్థాయి సిబ్బంది భూ లావాదేవీలు చేసేందుకు పెద్ద ఎత్తున ఎత్తుగడలు వేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. శనివారం ప్రచురితమైన కబ్జాలో కంది సాగు అనే కథనంతో కొందరు బాధితులు తమ గోడును డిడి9 వార్తకు విన్నవించుకున్నారు. గతంలో 314 సర్వేలో భూములు కొన్నామని, ఆ తరువాత ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో లక్షల రూపాయలు నష్టపోయామని వాపోతున్నారు. పైసా పైసా పోగేసి దాచుకున్న సొమ్మును ఒక్కసారిగా పోగొట్టు కోవడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయని బాధితులు చెప్పుకొస్తున్నారు. కొందరు రియల్ ఎస్టేట్ కేటుగాళ్లు మణుగూరు ప్రాంతంలో భూములు ఉన్నాయని వాటిని తక్కువ ధరలకు ఇప్పిస్తామని చెబుతూ అమాయకమైన ప్రజలకు అంటగడుతూ చేతులు దులుపుకుంటున్నారు.


3 వార్త DD9 Vartha ఆదివారం నవంబర్ 9, 2025

కబ్జాలో కంది సాగు

సాగు మాటున రియల్ ఎస్టేట్ వ్యాపారం

### కోట్ల రూపాయల అక్రమ సంపాదన వెనకేసుకున్నాడట.?

ఆయన ఆదివాసి చట్టాన్ని తనకు అనువుగా మార్చుకొని కోట్ల రూపాయల అక్రమ దనాన్ని వెనకేసుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి. తన పరిధిలోని బడా బాబులు, వ్యాపారస్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు లక్ష్యంగా చేసుకొని అనాధికారికంగా జరిగిన క్రయవిక్రయాల చిట్టాను తెలుసుకొని ప్రభుత్వ భూములని చెప్పి బోర్డులు పాతి బ్లాక్ మెయిల్ చేస్తూ లక్షల్లో అవినీతికి పాల్పడినట్టు తెలుస్తోంది. ఆర్థికంగా బలంగా ఉన్న వ్యక్తుల చేతుల్లో ఉన్న భూముల్లో బోర్డులు పెట్టి సోషల్ మీడియా, పత్రికా రిపోర్టర్ల ద్వారా ప్రచారం చేసుకొని ఆ తర్వాత అవినీతి తతంగం మొదలుపెడతాడని ఆయన ద్వారా ఇబ్బందు పడిన వ్యక్తులు చెప్పుకొస్తున్నారు. కొంతకాలం పాటు సెటిల్మెంట్ పేరుతో సాగదీత ధోరణి అవలంబించి చివరకు పెద్ద మొత్తంలో అవినీతి సొమ్ము వెనకేసుకుంటాడనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అంతేకాక ఏకంగా గిరిజన చట్టాలకు విరుద్ధంగా బీసీలుగా ఉన్నవారికి సైతం ఎస్టీ పట్టాలు ఇచ్చారంటే ఎంతటి లోపాయికారి వ్యవహారం జరిగిందో సుస్పష్టమవుతుంది. ఏజెన్సీ ప్రాంతంలోని భూములను టార్గెట్ చేస్తూ కొందరు వ్యక్తులు కూటమిగా ఏర్పడి వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.




కబ్జాలో కంది సాగు

సాగు మాటున రియల్ ఎస్టేట్ వ్యాపారం

- అన్నీ నేను చూసుకుంటా అని హామీ ఇస్తున్న నాలుగో సింహం
- నలుగురు ఒక్కటై దుర్మార్గానికి పాల్పడుతున్నారు..
- ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ పాపాలు మూటగట్టుకుంటున్నారు..
- లక్షల్లో జీతాలు కోట్లల్లో వ్యాపారాలు
- కలెక్టర్ సాబ్ రెవెన్యూ శాఖ పై దృష్టి సారించండి

3 లో

దోచుకున్నోడికి దోచుకున్నంత ఇష్టానుసారంగా సర్కారు స్థలాల కబ్జా కొనసాగుతుంది. అధికారుల అండదండలు, రాజకీయ నాయకుల ప్రోత్సాహం ఉండడంతో కొందరు అక్రమార్కులు అడ్డదారిలో ప్రభుత్వ భూములను తమ సొంతం చేసుకునే పనిలో పడ్డారు. సెంట్లు, గుంటలు కాకుండా ఏకంగా ఎకరాల పరిధిలో భూములను కబ్జా చేసి మాకు ఎవరు సాటి లేరనే విధంగా ప్రవర్తిస్తున్నారు. రూపాయి ఖర్చు లేకుండా వారి చట్టాలను బూచిగా చూపి ప్రభుత్వ భూములను దండుకునే పనిలో పడ్డారు. వాస్తవానికి ఏజెన్సీ ఏరియాలో కొందరు వారికి సంబంధించిన చట్టాలను అనుసరిస్తూ రాజ్యాంగ నిబంధనలను పాటిస్తున్నారు. మరికొందరు చట్టాలు వారి చుట్టాలుగా మార్చుకొని ప్రతి భూమి మాదే అన్నట్టుగా వ్యవహరిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించి కొన్ని ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి బ్లాక్ మెయిల్ దందాకు పాల్పడుతున్నారు. ఇందులో ముఖ్యంగా వ్యవస్థలో పలుకుబడి ఉన్న వారిని రంగంలోకి దింపి వారికి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు నిర్వహిస్తూ కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

-మణుగూరు, డిడి9 వార్త



# మత్తులో మైనర్లు

## విష వలయంలో బాల్యం

- విద్యార్థులే లక్ష్యంగా సిగరెట్ గంజాయి విక్రయాలు
- పాన్ షాప్ లే అడ్డాలుగా అరాచకం
- భద్రాద్రి లో బాలల భవిష్యత్తు ప్రశ్నార్ధకం
- ప్రమాదంలో విద్యార్థుల భవితవ్యం

ముద్దుగా పెంచుకున్న పిల్లలు మత్తు కోరల్లో చిక్కుకుంటే తల్లిదండ్రుల గుండెలు పగలక మానవు. ఇంత చిన్న వయసులోనే నశనపదార్థాల వలలో పడుతున్న ఘటనలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. 16 ఏళ్లు కూడా నిండని పసిప్రాయంలో గంజాయి, సిగరెట్, గుట్కాలు ల మత్తులో కునుకులు మరిచిపోతున్న బాలబాలికల దృశ్యాలు ఇప్పుడు సాధారణమయ్యాయి. వారికి ఆ వయసులో ఆ మత్తు పదార్థాల ప్రభావం ఏమిటో తెలియదు. కానీ దాని ఫలితం మాత్రం ఘోరం. ఒకసారి గంజాయి కర్రకు అలవాటు పడితే, దేహం మొత్తం విష వలయం గా మారిపోతుంది. చదువులపై ఆసక్తి తగ్గిపోతుంది. కుటుంబ సంబంధాలు దెబ్బతింటాయి. మత్తులోనే చిన్నతనాన్ని కోల్పోతారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇలా మారిపోతుండడాన్ని చూసి తట్టుకోలేక, చాలా చోట్ల మానసిక ఆవేదనలో మునిగిపోతున్నారు. చాలామంది “మన పిల్ల ఎక్కడ తప్పిపోయాడు?” అన్న ప్రశ్నతో రాత్రింబగళ్లు నిద్రలేక మెలకువతో గడుపుతున్నారు.

**భద్రాచలం, నవంబర్ 10 (DD9 వార్త):** భద్రాచలంలో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది. పదిహేనేళ్లలోపు చదువుకునే బాలబాలికలు బీడీలు, సిగరెట్లు, గుట్కాలు, గంజాయి వంటి వ్యసనాలకు బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. బాగా చదివి భావి పౌరులుగా ఎదగాల్సిన ఆ విద్యార్థులు ప్రస్తుతం మత్తులో చిత్తు అవుతున్నారు.

### పాన్ షాపుల నిర్వాహకుల నిర్వాకం

భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏ రోడ్, చర్ల రోడ్, కూనవరం రోడ్, టెంపుల్ రోడ్లలోని కొంతమంది పాన్ షాపుల నిర్వాహకులు నిబంధనలను బేఖాతరు చేస్తూ మైనర్లను లక్ష్యంగా చేసుకుని సిగరెట్లు, గుట్కాలను అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. డబ్బు సంపాదన కోసం ఈ నిర్వాహకులు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. కొంతమంది విద్యార్థులు ఈ వ్యసనాలకు తోడుగా మాదక ద్రవ్యాలైన గంజాయి మత్తుకు కూడా అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును చేతులారా పాడుచేసుకుంటున్నారు.



### తల్లిదండ్రుల గారాభం పెడుతున్న చేటు

పిల్లలు అడిగినంత డబ్బులిస్తున్న తల్లిదండ్రుల గారాభం వారికి చేటు తెస్తోంది. అవసరానికి మించి డబ్బు అందుబాటులో ఉండడంతో విద్యార్థులు జల్సాలకు అలవాటు పడుతున్నారు. మొదట రూపాయి బీడీలతో మొదలుపెట్టి, ఆ తర్వాత రూ. 10 , రూ. 12 గోల్డ్ సిగరెట్లకు బానిసలవుతున్నారు. తాజాగా వారి ధ్యాస గంజాయి, గుట్కా వైపు మళ్లింది. టీవీలు, సినిమాలు, సెల్ఫోన్లలో ఇతరులను చూసి ధూమపానం, గుట్కా వేసుకోవడం ఫ్యాషన్‌గా భావించి డబ్బు పెట్టి జబ్బులు కొని తెచ్చుకుంటున్నారు. ఊపిరితిత్తులు దెబ్బతింటాయని, నోటి కేన్సర్ వస్తుందనే విషయం తెలియక బాల్యం బుగ్గి చేసుకుంటున్నారు.

### ఉపాధ్యాయుల పర్యవేక్షణ కూడా కొరత

తల్లిదండ్రుల గారాభంతో పాటు, పాఠశాలల్లో ఉపాధ్యాయుల పర్యవేక్షణ కొరవడడం కూడా ఈ సమస్యకు కారణమవుతోంది. విరామ సమయాల్లో మలమూత్ర విసర్జనకని బయటకు వెళ్తున్న పిల్లలపై నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ బాల్యాన్ని వ్యసనాల ఊబి నుంచి బయటకు తీసుకురావడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ చూపాలని విద్యావేత్తలు కోరుతున్నారు.

### చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఈ వ్యసనాలకు అడ్డుకట్ట వేయకపోతే పిల్లలు చదువుపై శ్రద్ధ చూపక మరింత పెడదోవ పట్టే ప్రమాదం ఉంది," అని స్వచ్ఛంద సంస్థలు, యువజన సంస్థలు పేర్కొంటున్నారు. మైనర్లకు సిగరెట్లు అమ్ముతున్న నిబంధనలు పాటించని పాన్ షాపుల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల అవసరాలకు మించి డబ్బు ఇవ్వకుండా అదుపు చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేదంటే బంగారు భవిష్యత్తు ఉండాల్సిన ఈ బాల్యం మత్తులో చిత్తు కావడం ఖాయమని హెచ్చరిస్తున్నారు.

# కులం పేరుతో దూషించిన లైన్మెన్‌పై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ సంఘం డిమాండ్

**బాన్సువాడ, నవంబర్ 10(డిడి9 వార్త) :**

కులం పేరుతో దూషించి భయభ్రాంతులకు గురిచేసిన లైన్మెన్ కొమలంచ రాములును విధుల నుండి తొలగించి, లైన్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. రాజేంద్రప్రసాద్ (SC) కు బేషరతుగా క్షమాపణ చెప్పించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం బాన్సువాడ డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు వారు డివిజన్ ఇంజనీర్ (TGNPDCL) బాన్సువాడ A.D.E. కి వినతిపత్రం అందజేశారు. బుధవారము రోజున తాడ్కోల్ లైన్మెన్ కొమలంచ రాములు, రాజేంద్రప్రసాద్‌పై కులం పేరుతో దూషించిన ఘటనపై తగిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు మైషయ్య, మాల మహానాడు డివిజన్ నాయకుడు మల్లూరు సాయిలు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా కులం పేరుతో అవమానించడం సిగ్గుచేటు అన్నారు. సరైన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతాము అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నెర్రె నర్సింలు, గైని రవి, మన్నె చిన్న సాయిలు, కొత్తబాద్ సాయిలు, గున్న సాయిలు, డివిజన్ నాయకులు నేలకంటి గంగాధర్, బేగరి డాక్టర్ సాయిలు, వాగ్మారే మారుతి, మన్నె నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.







# బాన్సువాడలో జిల్లా స్థాయి సీనియర్ వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం

- **ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి.**

**బాన్సువాడ, నవంబర్ 10(డిడి9 వార్త) :**

బాన్సువాడ పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి సీనియర్స్ మహిళల మరియు పురుషుల వాలీబాల్ టోర్నమెంట్ 2025 శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ,క్రీడలు యువతలో క్రమశిక్షణ, పోటీ భావన, ఆరోగ్యకరమైన ఆలోచనలను పెంపొందిస్తాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తోంది. బాన్సువాడలో కూడా క్రీడా సదుపాయాలను మరింత అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. క్రీడా కార్యక్రమం జరుగుతుండగానే తెలంగాణ ఉద్యమంలో తన గీతాలతో ప్రజల్లో చైతన్యం నింపిన ప్రముఖ గాయకుడు, ప్రజాకవి అందెశ్రీ గారి మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని 2 నిమిషాల పాటు మౌనం పాటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం సందడిగా సాగగా, ఆటగాళ్లు, ప్రేక్షకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లేష్ గౌడ్, బాన్సువాడ మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు, స్థానిక ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ వెంటనే రిపేర్ చేసి పట్టణానికి వెలుతురు ఇవ్వాలి

- **సిపిఎం డిమాండ్**

**కామారెడ్డి,నవంబర్ 10(డిడి9 వార్త) :**

కామారెడ్డి పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ సిస్టం గత ఎనిమిది నెలలుగా పనిచేయకుండా ఉండటంపై సిపిఎం పట్టణ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యపై మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక 24వ వార్డు మాట్లాడుతూ, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పట్టణం చీకటిలో మగ్గుతోందని అన్నారు. హౌసింగ్ బోర్డ్, జి.ఆర్. కాలనీ, కౌండిన్య కాలనీ, లక్ష్మీనగర్, బృందావన్ కాలనీ, వికాస్ నగర్, ఆర్.బి.నగర్ ప్రాంతాలతో పాటు నరసన్నపల్లి ఎంట్రన్స్ నుండి టేక్రియాల్ వరకు మెయిన్ రోడ్డు మొత్తం చిమ్మ చీకటిగా మారిందని, ఇది ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని తెలిపారు. మహిళలు, విద్యార్థినులు, పిల్లలు సాయంత్రం వేళల్లో భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. రేణుక మాట్లాడుతూ, ఈ సమస్యపై ఈరోజు కలెక్టర్ కు ప్రజావాణి కార్యక్రమంలో మెమోరండం సమర్పించామని, కలెక్టర్ కమిషనర్‌కు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. గత ఎనిమిది నెలలుగా లైటింగ్ బంద్‌గా ఉన్నా అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని విమర్శించారు. వరదల కారణంగా లైటింగ్ వ్యవస్థ దెబ్బతిన్నదని కమిషనర్ చెబుతుండటం అబద్ధమని రేణుక పేర్కొన్నారు. పట్టణ ప్రజలు పండగలు కూడా చీకట్లో జరుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వీధులలో వెలుతురు లేకపోవడంతో దొంగతనాలు, పాములు, విషజంతువులు పెరుగుతున్నాయని తెలిపారు. సిపిఎం నేతలు కాంట్రాక్టర్‌ను వెంటనే మార్చి సెంట్రల్ లైటింగ్ సిస్టంను సరిచేయాలని, లేకుంటే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు మోహన్ పటేల్, దశరథ్,సత్యం,మధుసూదన్ పాల్గొన్నారు.



# బీర్కూర్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**బాన్సువాడ,(బీర్కూర్)నవంబర్10(డిడి9 వార్త):**

బీర్కూర్ పోలీస్ స్టేషన్లో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, దర్యాప్తు విధానం, ఫిర్యాదు స్వీకరణ ప్రక్రియ, అలాగే సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగం వంటి అంశాలపై వివరించారు.ఎస్సై మహేందర్ మాట్లాడుతూ,సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలి.అజ్ఞాత లింకులు, తప్పుడు సమాచారాన్ని షేర్ చేయరాదు అని విద్యార్థులకు సూచించారు.పోలీసు వ్యవస్థ పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా సమాజం మరింత సురక్షితంగా మారుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# నవబర్ 26 న రాజ్యాంగ పరిరక్షణ భారీ ర్యాలీ సన్నాహ సమావేశం

**మంగపేట, నవంబర్ 10డీడీ 9వార్త**

నవంబర్ 26న ములుగు జిల్లా కేంద్రంలో జరగనున్న భారత రాజ్యాంగ పరిరక్షణ భారీ ర్యాలీను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, మంగపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సన్నాహ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు జన్ను రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**సమావేశంలో మాట్లాడిన జన్ను రవి మాట్లాడుతూ**

“భారత రాజ్యాంగం ప్రస్తుతం ప్రమాదంలో పడింది. జస్టిస్ గావాయ్‌పై జరిగిన దాడి, పేదలను ఓట్లు వేయనివ్వకూడదని చేసే ప్రయత్నాలు, దళితులపై పెరుగుతున్న దాడులు ఇవి రాజ్యాంగ విలువలకు విరుద్ధం. అందువల్ల రాజ్యాంగాన్ని రక్షించేందుకు అన్ని ప్రజాస్వామ్య శక్తులు, రాజకీయ పార్టీలు, ఎస్సీ ఎస్టి, బిసి సంఘాలు, వామపక్షాలు, ప్రజా సంఘాలు, అంబేద్కర్, జ్యోతిరావు పూలే, కొమురం భీమ్ వారసులు, ఉద్యోగులు,



విద్యార్థులు ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలి” అని అన్నారు.

ఈ సందర్భంగా బసరికాని నాగార్జునను మంగపేట మండల ఇంచార్జిగా నియమించారు.

**కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు**

భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు నధునూరి రమేష్ జిల్లా నాయకులు అలవాలా రాజకుమార్, కర్నె రమేష్ అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, యెంపెల్లి సమ్మయ్య అంబేద్కర్ విగ్రహ ధాత చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు ములకల వెంకటస్వామి అంబేద్కర్ సంఘం సలహాదారులు పూజారి సురేందర్ బాబు, అయ్యోరి యానయ్య, ముతినేని ఆదినారాయణ తెలంగాణ అంబేద్కర్ సంఘం ములుగు డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ బీసీ సంఘం మండల అధ్యక్షులు కోడెల నరేష్నా యకులు రాచకొండ సోమయ్య, తాటినేని హరికృష్ణ, కాటబోయిన నర్సింహారావుఆదివాసీ సంఘం నాయకులు నన్నెబోయిన సమ్మయ్య, కొమరం లక్ష్మిపతి మాలమహానాడు నాయకులు మైపలాలయ్య అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం చింతు హక్కుల జిల్లా అధ్యక్షులు గడ్డం చిరంజీవి గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి కమలాపురం, దుర్గం శివప్రసాద్ తిమ్మంపేట గాజర్ల రాజు, కప్ప ముకుందం, జాడి సంబశివారావు, దాసరి ఎల్లన్న, గోమాస్ లక్ష్మీనారాయణ, బోడ శివ, దుర్గం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 80 దరఖాస్తులు

- ప్రజావాణి లో వస్తున్న అర్జీలకు అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలి.
- జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి,నవంబర్ 10(డిడి9 వార్త) :**

సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్ , డిప్యూటి కలెక్టర్ రవితేజ, ఆర్డీఓ లు కామారెడ్డి వీణ, ఎల్లారెడ్డి పార్థసారథి రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు.జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు అధికారులకు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఓపిగ్గా వింటూ సంబంధిత ఆయా శాఖ జిల్లా అధికారులకు అర్జీలను ఇస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలని,పరిధికి సంబంధించినవి కాని అంశాల పై దరఖాస్తుదారులకు సరైన సూచనలు అందించాలని తెలిపారు.అలాగే ప్రజావాణి పెండింగ్ లో ఉన్న ఆయా జిల్లా అధికారులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రజావాణి లో మొత్తం 80 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు.ప్రజావాణి లో ఆయా జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# కవులకు ప్రజా కళాకారులకు మరణం ఉండదు

- సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి
- అందెశ్రీకి ఘన నివాళులు అర్పించిన గ్రామస్తులు

**బోనకల్,నవంబర్ 10,(డిడి 9వార్త):**



ప్రజావాగ్గేకారుడు రచయిత, ప్రకృతి కవి పాటల కళాకారుడు అందెశ్రీ కి గోవిందపురం ఎల్ గ్రామ యువత అభిమానులు,ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అందెశ్రీ ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి, మాట్లాడుతూ అందెశ్రీ బాల్యం అనాధగా పేదరికంతో జీవించాడు పశువులు కాపరిగా,జీతగాడిగా, సుతారి మేస్త్రి తన జీవన ప్రయాణాన్ని కొనసాగించాడు తన చుట్టూ జరుగుతున్న విషయాలను నిశ్చితంగా గమనిస్తూ ఉండేవాడు అన్నారు, తన బాల్యంలో గద్దర్ పాటలు ప్రభావితం ద్వారా మొదలైన తన ప్రయాణం తర్వాత కాలంలో అందనంత ఎత్తుకు ఎదిగిపోయాడు జానపద పల్లె పాటలు తో మొదలై సామాజిక పాటలు ఉద్యమ పాటలు కవిగా రచయితగా అద్భుతంగా రాణిస్తు ప్రపంచంలో ఉన్న నదులన్నీ తిరిగి ప్రకృతిలో మార్పుల్ని అధ్యయనం అనేక కవిత సంపూటాలను తీసుకొచ్చినవాడు సమాజంలో వస్తున్న మార్పులపై పాటలతో ప్రజల్ని మేల్కొల్పి చైతన్య పరిచినాడు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన రాసిన పాటలు ఉద్యమానికి ఎంతో తోడ్పడ్డాయి రాష్ట్ర ఏర్పాటుకు దారి తీసాయన్నారు.

నేడు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని అధికారకంగా గుర్తించింది తెలంగాణ ఉన్నంతవరకు ఆ పాట ఉంటుంది,పల్లె నీకు వందనాలమ్మ నన్ను కన్నా తల్లి,ఆట నేర్పి పాట నేర్పి బతుకు పాట చూపినందుకు మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు మచ్చుకైన లేదు మానవత్వం ఉన్నవాడు ,నోటికో కోటికో ఒక్కడే ఒక్కడు ఏడనున్నాడో కానీ కంటికి కానరాడు,, జయ జయహే తెలంగాణ, చూడ చక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి,,, జై బోలో తెలంగాణ జన గర్జన జడివాన, కొమ్ము చెక్కితే అమ్మరా, అనేక పాటలు కవితలతో సమాజాన్ని చైతన్య పరిచిన వాడు, అనేక బిరుదులు, బడిలో కాలేజీలో చదువుకపోయినా, ప్రజా యూనివర్సిటీలో చదివినవాడు అందుకే ఆయనకుడాక్టరేట్ పట్టాలు అందించాయి తనకున్న శక్తిని మేధస్సుని సమాజానికి ఉపయోగించాడు మరిన్ని ఉన్నత శిఖరాలకు పోవాల్సిన వ్యక్తి ఆకస్మికంగా మరణించడం అందర్నీ దుక్క సాగరంలో ముంచింది ఆయన మరణం తెలుగు రాష్ట్రాలకే కాకుండా సాహితీ లోకానికి,దేశానికి నష్టం ఆయన మరణం పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ జోహార్లు చెప్తూతూ కుటుంబానికి సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు,ఈకార్యక్రమంలో కోట కాటయ్య ఇరుగు బాబు, ముత్తారపు వెంకట్ గడ్డిపర్తి వెంకటేష్ తమ్మరపు లక్ష్మణ్ దేవస్వామి వెంకటేశ్వర్లు దావీదు నాగేష్ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మార్క్ ఫెడ్ డిప్యూటీ మేనేజర్‌గా శశిధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**కామారెడ్డి, నవంబర్ 10(డిడి9 వార్త) :**

జిల్లా వ్యవసాయ శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గా పనిచేసిన శశిధర్ రెడ్డి, డిప్యూటేషన్‌పై మార్క్‌ఫెడ్ డిప్యూటీ మేనేజర్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం మరియు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యవస్థ బలోపేతం దిశగా కృషి చేస్తానని తెలిపారు.



# బిర్సా ముండా జయంతి ఉత్సవాల్లో భాగంగా సీఓఈ కళాశాలలో మెగా వైద్య శిబిరం

**భద్రాచలం, నవంబర్ 10 (డిడి9 వార్త)**

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు, భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని భద్రాచలంలోని గిరిజన సంక్షేమ శాఖ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) కళాశాలలో సోమవారం నాడు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 15న ఉన్న బిర్సా ముండా జయంతి వేడుకల్లో భాగంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు, వైద్య శిబిరాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే సీఓఈ కళాశాలలో ఈ కార్యక్రమం జరిగిందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి మాట్లాడుతూ, నర్సాపురం పీహెచ్‌సీ వైద్య బృందం తరపున ఈ శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. దాదాపు 250 మంది విద్యార్థినులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేసినట్లు వెల్లడించారు. అంతేకాక, కళాశాల నివాస గృహ సముదాయంలో పనిచేస్తున్న సిబ్బంది కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భావన, ఏఎన్ఎం సుజాత, స్టాఫ్ నర్స్ జయంతి, ఆశా వర్కర్ సావిత్రి మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




# జిల్లా స్థాయి విద్యార్థి నైపుణ్యాలో విద్యార్థుల రానింపు...

**ఏటూరునాగారం నవంబర్ 10డీడీ 9వార్త**

టీ శాట్ మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి, మేధస్సు మరియు సృజనాత్మక పెంపొందించడానికి సోమవారం జిల్లా పరిషత్ పాఠశాల లో జిల్లా స్థాయిలో వ్యాస రచన స్పీచ్ మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చురుకుగా పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తపరిచారు. అలాగే విద్యార్థులు ఇలాంటి ఏ పోటీలలో అయినా పాల్గొనే అవకాశం వస్తే వదులు కోవద్దు అని అందరికి ప్రైజెస్ రాకపోయినా స్ఫూర్తి గా తీసుకోవాలని కోరారు.వ్యాస రచన పోటీలలో మొదటి స్థానం లో జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పదవతరగతి విద్యార్థినీ, కే. క్రిష్ణ,ఉపన్యాస పోటీలలో వాజేడు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన సి.హేచ్ మహేష్, క్విజ్ పోటీలలో ఏటూరునాగారం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన బోడ సహస్ర లక్ష్మి విజేతలుగా నిలువడం జరిగింది. వీరు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పీఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు, ఉపాధ్యాయులు ఎస్. పాపారావు పాల్గొన్నారు.



# EVM గోదాంని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి,నవంబర్ 10(డిడి9 వార్త)**
:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని EVM (ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషీన్) గోదాం ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం తనిఖీ చేశారు. ప్రతి నెల నిర్వహించబడే తనిఖీ కార్యక్రమంలో భాగంగా, కలెక్టర్ గోదాంలోని CCTV కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు మరియు ఇంధన సామగ్రిని పరిశీలించారు.కలెక్టర్ తోపాటు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, RDO వీణ, తహసిల్దార్, పోలీస్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ తనిఖీ ద్వారా ఎన్నికల సరఫరా, సురక్షిత భద్రత మరియు గోదాం నిర్వహణ స్థితి సమగ్రంగా పర్యవేక్షించబడింది. జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ఈ విధమైన తనిఖీల ద్వారా ఎన్నికల నాణ్యత, భద్రత మరియు పారదర్శకతను కాపాడుకోవడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.



## బి ఆర్ యస్ నుండి పది కుటుంబాలు కాంగ్రెస్ లోకి

- **కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు...**

**మణుగూరు,నవంబర్.10 డిడి 9వార్త.**

మణుగూరు మండలం ప్రజా భవన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కరకగూడెం మండలానికి చెందిన బి ఆర్ యస్ నుండి పది కుటుంబాలు కాంగ్రెస్ లోకి, మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీ లో చేరుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాడి శ్రీను, బరపాటి వెంకన్న, కోర్స ఆనంద్ మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు...

# ట్రైబల్ మ్యూజియంపై కెనడా ఎన్జీఓ బృందం ప్రశంసలు

- **ఐటీడీఏ పీఓ రాహుల్‌కు అభినందనలు**

**భద్రాచలం నవంబర్ 10 ( డిడి9 వార్త )**

ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను పరిరక్షించేందుకు ఎంతగానో తోడ్పడుతుందని కెనడాలోని ఆల్ బెర్ట్ కాలేజ్ ఆఫ్ సోషల్ వర్కర్ ఎన్జీఓ ఆర్గనైజర్ జోసెఫ్ జాక్సన్ ప్రశంసించారు. అంతరించిపోతున్న గిరిజన కట్టుబాట్లు, జీవన విధానాలను నేటి యువతరం తెలుసుకునేలా మ్యూజియంను రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం నాడు, కెనడా మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ఎన్జీఓల బృందం ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించింది. దట్టమైన అటవీ ప్రాంతాలలో నివసించే ఆదివాసీ గిరిజనుల జీవన విధానాలు, సాంప్రదాయాలను అధ్యయనం చేయడానికి తాము ఈ ప్రాంతాన్ని సందర్శించినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. భద్రాచలంలోని గిరిజన మ్యూజియంలో పాతకాలపు పనిముట్లు, కళాఖండాలతో పాటు, గిరిజనుల జీవన విధానాలు, సంస్కృతిని వివరించే స్పష్టమైన సమాచారం తెలుగు, ఇంగ్లీషులో పొందుపరచడం వలన పర్యాటకులకు పూర్తి అవగాహన కలుగుతుందని బృందం సభ్యులు అభిప్రాయపడ్డారు. మ్యూజియం నిర్వహణ చాలా బాగుందని, అలాగే పాతతరం గిరిజనులు ఆస్వాదించిన ఇప్పపువ్వు లడ్డులు, మిల్లెట్ బిస్కెట్ల రుచి అద్భుతంగా ఉందని వారు పేర్కొన్నారు. గిరిజనులు తమ సంస్కృతిని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ బృందం సభ్యులు పపుల్ల వాసం, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, నిర్వాహకులు రాజేష్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.





# పిల్లల పట్ల ప్రతీ తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- **పేరెంటింగ్ క్లాసులు లేకుంటే సమాజం వినాశనమే**
- **పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**

**బోనకల్,నవంబర్ 10,(డిడి9 వార్త):**

పిల్లల పెంపకంపై తల్లిదండ్రులకు పేరెంటింగ్ క్లాసులు నిర్వహించడం ద్వారా వినాశనంవైపు వెళుతున్న యువతను సరిదిద్దొచ్చని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు అన్నారు.మండల పరిధిలోని చొప్పకట్లపాలెంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నాడునేడురేపు అనే అంశంపై నాలుగవ వారం స్టడీ సర్కిల్ నిర్వహించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ బోయనపల్లి పున్నయ్య అధ్యక్షత వహించారు. ఈ స్టడీ సర్కిల్ లో పల్లా కొండలరావు మాట్లాడుతూ పిల్లలు విలాసం మాత్రమే గాక మాదక ద్రవ్యాలకు మత్తుకు అలవాటు పడుతూ వినాశనంవైపుగా పయనిస్తున్నారని తల్లిదండ్రులు కూడా పిల్లలను సరళంగా సాధారణంగా పెంచడం గాకుండా గారాబం చేస్తూ జల్సాలకు డబ్బులు ఇవ్వడం మంచిది కాదన్నారు. తమ పిల్లలను గొప్పగా పెంచడం అంటే ఆడంబరంగా పెంచడమనే భ్రమలో తల్లిదండ్రులుంటున్నారనీ తమ పిల్లలను తామే చెడు మార్గంవైపు పయనింపజేస్తున్నట్లు తెలుసుకోలేకపోతున్నారన్నారు. చిన్నప్పటి నుండే పిల్లలకు శ్రమ విలువ, ప్రకృతి వనరుల సద్వినియోగంపై అవగాహన పెంచాలనీ, వారికి సరళంగా సాధారణంగా జీవించడమే నేర్పాలని సూచించారు. అలా పెంచితేనే ఏ రకమైన ఒడిదుడుకులనైనా తట్టుకోగలుగుతారని తెలిపారు. ప్రకృతి పదార్ధం, మానవ శ్రమ లేకుండా లేకుండా ఏ వస్తువూ రాదని పిల్లలకు నేర్పాలన్నారు. ప్రకృతి వనరుల విధ్వంసం జరుగకుండా ఉండాలంటే పసితనం నుండే పిల్లలకు ప్రకృతి వనరులపై అవగాహన పెంచాలన్నారు. గొప్పలకు,ఆడంబరాలకు పోయి పిల్లల పెంపకంలో జాగ్రత్త వహించకపోతే వారు చెడిపోవడానికి తల్లిదండ్రులే కారణం అవుతున్నారన్నారు. ఈ ధోరణి వల్ల సమాజంలో అనేక పెడదోరణులు వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ముందుగా పిల్లలను ఎలా పెంచాలనే అంశాలపై నేటి తరం తల్లి,దండ్రులకు పేరెంటింగ్ క్లాసులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ హితంగా, సమైక్య భావనతో మనిషి జీవితం, అలవాట్లు ఉండాలని పిల్లలనే కాకుండా అందరూ ఆ దిశగా బాధ్యతగా ఆలోచించేలా ప్రజలలో చైతన్యం పెంచేందుకు కలసికట్టుగా క్రుషి చేయాలని కోరారు. ఈ స్టడీ సర్కిల్ లో పల్లె ప్రపంచం ఫౌండేషన్ కోశాధికారి కొండేటి అప్పారావు, సభ్యులు రచ్చా మధు సూదన్ రావు, మార్కపుడి బ్రహ్మం, కొండేటి ప్రవీణ్, చలమల హరికిషన్ రావు, పరిటాల కొండలరావు, రచ్చా శివరావు, దారెల్లి వెంకటేశ్వర్లు, ఉన్నం వెంకటేశ్వర్లు, నల్లమోతు సాయికుమార్, బొప్పాల రమేష్, బోయనపల్లి సరవయ్య, ఆశ్లేష్, పొట్లపల్లి సహస్ర, కొండేటి నాగమణి, ప్రియాంక, బోయనపల్లి దివ్య, వాణి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు జరగాలి



- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**మంగపేట నవంబర్ 10డీడీ 9వార్త**

రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం ములుగు మార్కెట్ కమిటీ పరిధిలోని శ్రీ సాయి లక్ష్మీ నరసింహ కాటన్ జిన్నింగ్ మిల్ నందు, అన్నంపల్లి CCI పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పైన ఉందని తెలుపుతూ జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. ప్రస్తుత పత్తి కొనుగోలు సీజన్ కు సంబంధించిన ఏర్పాట్లు, రైతులకు సరైన ధర (MSP) చెల్లింపు, కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాల ఏర్పాటు, తూకం చెల్లింపు ప్రక్రియల పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. మద్దతు ధరలకు కొనుగోళ్లు జరిగేలా చూడాలని, రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని

పత్తి కొనుగోళ్లు సీసీఐ ద్వారా మద్దతు ధరలకు పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో



కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారుల మధ్య సమన్వయం అవసరమని

సమస్యల పరిష్కారం సాంకేతిక లోపాలు, సమస్యలు వంటివి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పత్తి కొనుగోలు ప్రక్రియ ను రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా, వేగంగా జరిగేలా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సీసీఐ అధికారులు మిల్లుల యజమానులు రైతులకు తగిన మద్దతు ధర చెల్లించడం, తేమ శాతం (Moisture Content) పరిశీలనలో నిబంధనలు పాటించడం, బరువు తూకం పట్ల సక్రమంగా వ్యవహరించాలని సూచించారు.

రైతులు కిసాన్ కపాస్ ద్వారా స్లాట్ బుకింగ్

బుక్ చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సోనియా, ప్రజా ప్రతినిధులు, మిల్ అసోసియేషన్ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆఫీస్ బాయ్స్ టెండర్‌పై గందరగోళం!

- **టెండర్ కాలపరిమితి ముగిసినా కొత్త టెండర్ పై స్పష్టత లేదు**
- **ఉద్యోగుల ఉపాధి కాపాడాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న డిమాండ్**



**పెద్దపల్లి, నవంబర్ 10(డీడీ9 వార్త):**

సింగరేణి ఆర్‌జీ-3 పరిధిలోని జీఎం ఆఫీస్ బాయ్స్ టెండర్ కాలపరిమితి ఈ నెలతో ముగియనుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని తిరిగి కొత్త టెండర్ పిలవాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న ఆర్‌జీ-3 జీఎం సుధాకర్ రావుకి వినతిపత్రం అందజేశారు. కొత్తగా ఒక సంవత్సరానికి పిలిచిన టెండర్‌కు ఇద్దరు కాంట్రాక్టర్లు మాత్రమే కోట్ చేయడంతో, మూడవ కాంట్రాక్టర్ లేకపోవడంతో టెండర్‌ను ఓపెన్ చేయకపోవడం, తదనంతరం మూడు నెలల కాలపరిమితితో పునరావృతం చేసినప్పటికీ ఏ కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడం వల్ల కార్మికులు ఉపాధి సమస్యలో చిక్కుకున్నారని వెంకన్న తెలిపారు. కార్మికుల జీవనోపాధి దృష్ట్యా టెండర్‌ను జనరల్ కేటగిరీగా మార్చి తిరిగి పిలవాలని, ఉద్యోగులు ఉపాధి కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని ఆయన జీఎంని కోరారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, నాగరాజు, మోహన్, రాకేష్, రాజ్ సాయి, రవీందర్, రవి పాల్గొన్నారు.



# మిషన్ హెల్తీ సింగరేణి" — ఉద్యోగుల ఆరోగ్యమే సంస్థకు బలం!

- **ప్రాచీన యోగా దినచర్యతో ఆరోగ్య రక్షణకు షణ్ముక శివ చంద్ర ప్రేరణ**
- **సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాలతో ఆర్జీ-1 ఆర్సిఒఏ క్లబ్‌లో యోగా అవగాహన కార్యక్రమం ఘనంగా**



**పెద్దపల్లి, నవంబర్ 10(డీడీ9 వార్త):**

సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు "మిషన్ హెల్తీ సింగరేణి" కార్యక్రమంలో భాగంగా 'ప్రాచీన యోగా దినచర్య' అవగాహన కార్యక్రమం స్థానిక ఆర్సిఒఏ క్లబ్‌లో నిర్వహించారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐఆర్ఎస్) ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని యోగా గురువు షణ్ముక శివ చంద్ర ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీ 1 జీఎం లలిత్ కుమార్ మరియు సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ పాల్గొన్నారు.

**జీఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ...**

సమాజంలో మంచి కుటుంబం, మంచి ఉద్యోగిగా ఎదగాలంటే ఆరోగ్యం అత్యవసరం. యోగా మనలో క్రమశిక్షణ, మనశ్శాంతి, ఉత్సాహాన్ని పెంపొందిస్తుంది. ప్రతి ఉద్యోగి యోగాను దినచర్యగా మలచుకోవాలి అన్నారు. యోగా గురువు షణ్ముక శివ చంద్ర మాట్లాడుతూ... 15 సంవత్సరాల అనుభవంతో రూపొందించిన శాస్త్రీయ యోగా సూత్రాలు ఉద్యోగులు, కుటుంబ సభ్యులు అమలు చేస్తే శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. అతను చిన్నపాటి సూక్ష్మ వ్యాయామాలు, జబ్బుల నివారణ పద్ధతులపై ప్రాక్టికల్ డెమో కూడా ఇచ్చారు. ఉద్యోగులు, సేవా సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం ఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ క్వాలిటీ జీఎం సుజోయా ముజుందార్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ అరెల్లి పోషం, ఎస్.ఓ. టు జీఎం చంద్రశేఖర్, సిఎంఒఏఐ ప్రతినిధి క్రాంతి కుమార్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పీవో హన్మంతరావు, లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష, సేవా జాయింట్ సెక్రటరీ రజిత, డాక్టర్ కారం పద్మ, డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ ప్రసన్న, అలాగే అధిక సంఖ్యలో ఉద్యోగులు, సేవా సభ్యులు, పారిశ్రామిక ప్రాంత వాసులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న ప్రైవేట్ ల్యాబ్స్!

- **అనుమతి లేని ల్యాబ్‌లు, అర్హత లేని టెక్నీషియన్లు**
- **తక్షణమే చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్‌ఓ అధికారులను డిమాండ్ చేసిన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్**



**పెద్దపల్లి, నవంబర్ 10(డీడీ9 వార్త):**

పారిశ్రామిక ప్రాంతంలో అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్, డయగ్నస్టిక్ సెంటర్లలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ల్యాబ్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ డిమాండ్ చేశారు.

**ఆయన మాట్లాడుతూ...**

పారిశ్రామిక ప్రాంతంలో అనుమతులు లేకుండా, ఎటువంటి అర్హతలూ లేని వ్యక్తులు రక్త, మూత్ర, బీపీ, రక్తకణాల పరీక్షలు చేస్తున్నారని, ప్రజల ప్రాణాలతో ప్రయోగాలు జరుగుతున్నాయి అని విమర్శించారు. అవసరం లేకపోయినా రోగులను పరీక్షల పేరుతో భయపెట్టి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, అధికారులు మాత్రం నిమ్మకునీరు ఎత్తినట్టు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఎల్టి లేదా డిఎంఎల్టి అర్హతలేని వ్యక్తులను టెక్నీషియన్లుగా బంధువులు, పరిచయస్తులను నియమించుకుని హాస్పిటల్ యాజమాన్యాలు ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నాయని సాగర్ ఆరోపించారు. ఇలాంటి అక్రమ ల్యాబ్‌లు, హాస్పిటల్స్‌పై తక్షణమే తనిఖీలు నిర్వహించి, లైసెన్స్ రద్దు చేసి, కేసులు నమోదు చేయాలని ఆయన డి ఎం హెచ్ ఓ అధికారులను కోరారు. ఇలాంటి అక్రమ ల్యాబ్‌లు కొనసాగితే డివైఎఫ్ఐ ప్రజలతో కలిసి ఆందోళనకు దిగుతుందని, సంబంధిత అధికారులను విప్లవాత్మకంగా గద్దించక తప్పదని కొంటు సాగర్ హెచ్చరించారు.



# సోలార్ ప్లాంట్ పక్కన వెలిసిన దుర్గాదేవి విగ్రహం

- **ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి, హిందూ వాహిని శ్రేణులు**

**పెద్దపల్లి, నవంబర్ 10(డీడీ9 వార్త):**

ఎన్టిపిసి ఏరియా సోలార్ ప్లాంట్ పక్కనే ఉన్న ప్రాంతంలో అష్టభుజాలతో సింహ వాహినిపై దుర్గాదేవి విగ్రహం వెలిసింది. సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో స్థానికులు గుర్తించి హిందూ వాహిని శ్రేణులకు సమాచారం అందించడంతో వారంతా అక్కడికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సతీష్ శాస్త్రి నేతృత్వంలో అమ్మవారి విగ్రహానికి పాలాభిషేకం, పసుపుకుంకుమల సమర్పణ, కొబ్బరికాయలు కొట్టడం, ప్రత్యేక హారతులు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో అష్టభుజాలతో సింహ వాహినిపై దుర్గమ్మ వెలసిన తీరు భక్తులకు అపారమైన ఆనందం కలిగించింది, అని పేర్కొన్నారు. పూజా కార్యక్రమంలో హిందూ వాహిని శ్రేణులు కాంతాల సంతోష్‌రెడ్డి, శ్రీకాంత్, మిట్టపల్లి సతీష్ కుమార్, రవీందర్, సదానందం, బాబు, సాయి, మిన్ను, సంపత్, శివ, విక్కి, అజయ్ పాల్గొన్నారు.



# పారిశుధ్యం మెరుగుపర్చడమే లక్ష్యం

- **సిబ్బంది సమర్ధంగా సేవలందించాలని కమిషనర్ జె. అరుణశ్రీ సూచన**

**పెద్దపల్లి, నవంబర్ 10(డీడీ9 వార్త):**

నగరంలో పారిశుధ్య పరిస్థితులు మరింత మెరుగుపడేలా సిబ్బంది సమర్ధవంతంగా సేవలు అందించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ ఆదేశించారు. సోమవారం మునిసిపల్ కార్యాలయంలో పారిశుధ్య విభాగం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించిన ఆమె మాట్లాడుతూ... పారిశుధ్య నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు అదే రోజు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో సేకరించిన తడి చెత్తను కంపోస్ట్ యార్డ్‌కు తరలించి రీసైక్లింగ్ చేయాలని, ప్రతి స్వచ్ఛ ఆటో రోజుకు కనీసం రెండు సార్లు పూర్తి సామర్థ్యంతో డంపింగ్ యార్డ్‌కు వెళ్లేలా చూడాలని ఆమె సూచించారు. ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థ, వసతి గృహాల్లో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో కూడా తనిఖీలు చేసి, సానిటరీ సర్టిఫికేట్ తీసుకునేలా అవగాహన కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. నిషేధిత ప్లాస్టిక్ వినియోగించినా, అపరిశుభ్ర వాతావరణంలో పదార్థాలు విక్రయించినా, చెత్తను బయట పడవేసినా బాధ్యులపై జరిమానాలు విధించాలని ఆమె స్పష్టం చేశారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, సెక్రటరీ ఉమా మహేశ్వర్ రావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, మెప్మా టీఎంసీ మౌనిక, సీఓలు, సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు కఠిన చర్యలు

**కామారెడ్డి, నవంబర్ 10(డీడీ9 వార్త):**

కామారెడ్డి జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించారు.

కామారెడ్డి, దేవునిపల్లి, తాడ్వాయి పోలీస్ స్టేషన్ల పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 6మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 2మందికి ఒక్కరోజు జైలు శిక్షతో పాటు రూ.1,000 చొప్పున జరిమానా విధించారు. మాచారెడ్డి, సదాశివనగర్, బిక్నూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా భారీ తనిఖీలు నిర్వహించి మొత్తం 50మందిపై కేసులు నమోదు చేశారు. వీరిపై కలిపి రూ.50,000 జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదాలను నివారించేందుకు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ఇటువంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా పోలీస్ అధికారులు హెచ్చరించారు.







# నాన్ వెజ్ షాపులను ప్రారంభించిన మిరియాల వెంకటరమణ గుప్తా

**మధిర,నవంబర్10,(డిడి9 వార్త):**

మధిర పట్టణంలో సమీకృత కూరగాయల మార్కెట్ లో నూతనంగా నిర్మించిన నాన్ వెజ్ (చికెన్, మటన్) షాపులను మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటి బండ్ల సత్యంబాబు ప్రారంభించారు. ఎంతోకాలంగా రోడ్ల పక్కన నాన్,వెజ్ షాపులు పెట్టుకుని ఇబ్బంది పడుతున్న వారికి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ చూపి సమీకృత కూరగాయలు మార్కెట్ నందు శాశ్వతంగా నాన్ వెజ్ మార్కెట్ కోసం షాపులు ఏర్పాటు చేయించారు. షాపుల యజమానులు ఎంతో కాలంగా ఇబ్బంది పడుతున్న తమకు మల్లు భట్టి విక్రమార్క శాశ్వత పరిష్కారం చూపారని ఆనందం వ్యక్త పరుస్తూ మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షన్ను,పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ ఉన్నారు.

# గుడుల విధ్వంసం పై మున్సిపల్ అధికారులపై కేసులు నమోదు చేయాలి!

- **సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరించిన కమిషనర్ అరుణశ్రీపై చర్యలు తీసుకోవాలని హిందూ ఐక్యవేదిక డిమాండ్**
- **గోదావరిఖని వన్ టౌన్, ఎన్టిపిసి పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు — సంజీవ్ కుమార్ నేతృత్వంలో హిందూ ఐక్యవేదిక ఫైర్**

**పెద్దపల్లి, నవంబర్ 10(డీడీ9 వార్త):**



రామగుండం కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని ఎన్టిపిసి ప్రాంతంలో 46 మైసమ్మ గుడులను చట్టవిరుద్ధంగా కూల్చిన ఘటనపై మున్సిపల్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ మరియు సంబంధిత అధికారులపై కేసులు నమోదు చేయాలని హిందూ ఐక్యవేదిక డిమాండ్ చేసింది.

ఈ ఘటనపై హిందూ ఐక్యవేదిక నాయకుడు కొండపర్తి సంజీవ్ కుమార్ పేరుతో గోదావరిఖని వన్ టౌన్ మరియు ఎన్టిపిసి పోలీస్ స్టేషన్లలో అధికారిక ఫిర్యాదు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక నాయకులు సుల్వ లక్ష్మీ నరసయ్య మరియు అంబటి నరేష్ మాట్లాడుతూ...

"సుప్రీంకోర్టు డైరెక్షన్ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2010లో ఇచ్చిన 262 జీవోలో ఉన్న నిబంధనలను ఉల్లంఘించి గుడులను కూల్చడం చట్ట విరుద్ధం" అని తీవ్రంగా ఖండించారు.

పోలీస్ శాఖ నిష్పాక్షికంగా ఎంక్వయిరీ జరిపి, ఈ ఘటనలో ప్రమేయం ఉన్న మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీతో పాటు ఇతర అధికారులపై కేసులు నమోదు చేసి ప్రాసిక్యూషన్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

**హిందూ సమాజం మనోభావాలకు దెబ్బ — ఐక్యవేదిక ఆగ్రహం!**

దేవాలయాల విధ్వంసం కేవలం నిర్మాణాలపై దాడి కాదు... అది మత విశ్వాసం, సంస్కృతిపై దాడి అని హిందూ ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన అధికారులపై కఠిన శిక్షలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. పోరాటానికి సిద్ధమని ఐక్యవేదిక స్పష్టంచేసింది. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, కోమల్ల మహేష్, కందుల సంధ్యారాణి, ముసుకుల భాస్కర్ రెడ్డి, అంబటి నరేష్, యాదగిరి సత్తన్న, సుల్వ లక్ష్మీ నరసయ్య, కటుకు ప్రవీణ్, అయితే పవన్, గుండెబోయిన భూమయ్య, అపర్ణ, మిట్టపల్లి సతీష్, గాండ్ల ధర్మపురి, మచ్చ విశ్వాస్, రాకేష్, ఆకాశ్ గౌడ్, రాజ్ కుమార్, శ్యామ్ పటేల్, పంగ రవి, బుంగ మహేష్, సాయి పవన్, వెంకటేష్, కాశిపేట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.






# కంపెనీ మనుగడకు క్రమశిక్షణే ఆధారం!

- **సింగరేణి సుస్థిర భవిష్యత్తు కోసం పని సంస్కృతిని మెరుగుపరచాలని సీఎండీ బలరాం పిలుపు**
- **సింగరేణిని అంతర్జాతీయ సంస్థగా తీర్చిదిద్దుతున్నాం" — సీఎండీ ఎన్.బలరామ్**
- **సింగరేణిని విశ్వవ్యాప్తం చేస్తున్న సీఎండీకి ప్రత్యేక ధన్యవాదాలు — ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**పెద్దపల్లి, నవంబర్ 10(డీడీ9 వార్త):**

సింగరేణి సుస్థిర భవిష్యత్తు కోసం ప్రతి ఉద్యోగి బాధ్యతగా వ్యవహరించాలని, పని సంస్కృతిని మెరుగుపరచడం ద్వారానే సంస్థ మనుగడ సాధ్యమని సీఎండీ ఎన్. బలరామ్ పిలుపునిచ్చారు.

సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌తో జరిగిన 39వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకత్వంలో సింగరేణి అంతర్జాతీయ స్థాయిలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

ప్రతి ఉద్యోగి తన 8 గంటల పూర్తి సమయాన్ని కంపెనీ కోసం వినియోగిస్తేనే మనం పోటీలో నిలబడగలం. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, రక్షణ ప్రమాణాలను పెంపొందించడం ద్వారానే సంక్షేమం సాధ్యమవుతుంది అని సీఎండీ అన్నారు. బొగ్గు ధరలు తగ్గిన ఈ సమయంలో ఉత్పత్తి వ్యయం తగ్గించడం అత్యవసరమని, గైర్హాజరు తగ్గించడానికి సంఘాలు సహకరించాలన్నారు. దేశంలోని 10 రాష్ట్రాల్లో కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని, 5,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు సింగరేణి గ్రీన్ ఎనర్జీ ద్వారా అమలు అవుతాయని తెలిపారు. అలాగే సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ ద్వారా అంతర్జాతీయ మైనింగ్ రంగంలో అడుగుపెట్టనున్నట్లు చెప్పారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల తమ కట్టుబాటును గుర్తుచేసిన సీఎండీ, రూ.300 కోట్లతో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం గోదావరిఖని, మణుగూరు, భూపాలపల్లి, కొత్తగూడెం, శ్రీరాంపూర్ ప్రాంతాల్లో జరుగుతోందని తెలిపారు.

క్యాథ్ ల్యాబ్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, సీబీఎస్ఈ పాఠశాలలు ఏర్పాటు పనులు వేగంగా సాగుతున్నాయని వివరించారు. గుర్తింపు సంఘం గౌరవాధ్యక్షుడు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ...సింగరేణిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్న సీఎండీ చొరవను అభినందించారు. కార్మికులకు సొంత ఇళ్లు, విశ్రాంత ఉద్యోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



# మాయావినోదం'లో రాజా మ్యాజిక్‌కు జనం మంత్ర ముగ్ధులు!

- **రవీంద్రభారతిని కట్టిపడేసిన ఇంద్రజాల ప్రదర్శన**

**పెద్దపల్లి, నవంబర్ 10(డీడీ9 వార్త):**



తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం రాత్రి జరిగిన 'మాయావినోదం' మేజిక్, మిమిక్రి, మైమ్ ముగింపు వేడుకల్లో స్థానిక ప్రముఖ ఇంద్రజాలికుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజా తన అద్భుతమైన మాంత్రిక ప్రదర్శనలతో ప్రేక్షకులను కట్టిపడేశారు.

శుక్రవారం నుండి మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో ఆదివారం ఫ్లాష్ మేజిక్ ప్రదర్శించిన రాజా, ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు.

కార్యక్రమానికి అతిథులుగా హాజరైన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ అధ్యక్షులు గుమ్మడి గోపాలకృష్ణ, బాల సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ, జీవీఎన్ రాజు, మల్లం రమేష్, సామల వేణు, మిమిక్రి శ్రీనివాస్, మైమ్ మధు, మద్దాలి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

మేజిక్ రాజాకు జ్ఞాపిక, సర్టిఫికెట్‌లను అందజేశారు. విశేషం ఏంటంటే—ఈ వేడుకల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ప్రదర్శనకు ఎంపికైన ఏకైక కళాకారుడు మేజిక్ రాజానే కావడం గర్వకారణం.

ఈ విజయంపై మెజీషియన్స్ అసోసియేషన్, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, నియర్ అండ్ డియర్, గోదావరి సరిగమలు, రామగుండం యూట్యూబర్స్ అసోసియేషన్ సభ్యులు రాజాకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# యాసంగి వరి పంటకు ప్రారంభం

- **దళారుల చేతుల్లో కల్తీ విత్తనాలు..**
- **రకరకాల పేర్లతో, మేల్ ఫిమేల్ వరి..**
- **రైతన్నలకు ప్రతి సంవత్సరం అధికారులు అవగాహన కల్పించిన మోసపోతునే ఉన్నారు..**
- **విత్తనాల కొనుగోలు సమయంలో బిల్ తీసుకోవడం తప్పనిసరి . ద్వారా భవిష్యత్‌లో సమస్యలు ఎదురైనపుడు చర్యలు తీసుకుంటాం ...**
- **రైతలు ఎలాంటి సిడ్ (వరి ) వెయ్యాలో దిక్కు తెలియని పరిస్థితిలో రైతన్నలు..**

**మణుగూరు/నవంబర్ 10 డి డి 9 వార్త ( ప్రతినిధి )**





ఏ ఓ వ్యవసాయ శాఖ అధికారి సెటర్జీ

యాసంగి పంటకు ప్రారంభం అవుతున్న తరుణంలో రైతులు విత్తనాల కొనుగోళ్లలకు సిద్ధమవుతున్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటూ రకరకాల కొత్త విత్తనాలు పేర్లతో కొందరు దళారులు మండలాలకు , కరకగూడెం,పినపాక, ఆళ్లపల్లి, గుండాల , గ్రామాలను చుట్టేస్తున్నారు. అధిక దిగుబడులు వస్తాయని, వ్యాధులు తట్టుకునే విధంగా ఉంటుందని విత్తనాలని ప్రచారం చేస్తూ రైతులను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, తక్కువ ధరలు, బహుమతులు వంటి ఆఫర్లతో రైతులను మోసం చేసే ఘటనలు గతంలో కూడా చోటుచేసుకున్నాయి.

వ్యవసాయ శాఖ అధికారులు ఇలాంటి మోసపూరిత దళారుల మాటలకు మోసపోవద్దని రైతులను హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన, నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. మార్కెట్‌లో లభించే ప్రతి కొత్త విత్తనం ప్రభుత్వ అనుమతితోనో లేక పరిశోధన కేంద్రాల ధృవీకరణతోనో రావాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. గుర్తింపు లేని కంపెనీల విత్తనాలు వాడితే పంట నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఇకపోతే కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే నకిలీ విత్తనాల విక్రయం ప్రారంభమైనట్లు సమాచారం. రైతులు స్థానిక వ్యవసాయ అధికారులు, ఏఓల ద్వారా విత్తనాల నాణ్యతను ధృవీకరించుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతుల రక్షణ కోసం ప్రత్యేక తనిఖీలు చేపడుతోందని, ఎవరు నకిలీ విత్తనాలు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

వ్యవసాయ నిపుణులు కూడా రైతులకు సూచిస్తూ, పాత పంటల అనుభవాల ఆధారంగా విత్తనాలను ఎంపిక చేయాలని, కొత్త పేర్లకు ఆకర్షితులై వెంటనే కొనుగోలు చేయరాదని అన్నారు. నమ్మకమైన సహకార సంఘాలు, రైతో సాధికార కేంద్రాల ద్వారా విత్తనాలు తీసుకోవడం ద్వారా మాత్రమే నష్టాల నుండి బయటపడవచ్చని సూచించారు..

వారిని వివరణ కోరగా . రైతన్నలు బాండ్‌కు సంబంధించిన విత్తనాలనే వాడాలని, నకిలీ విత్తనాలను వాడరాదని సూచించారు. నకిలీ విత్తనాలు వాడితే పంట దిగుబడులు తగ్గిపోవడంతో పాటు రైతులకు భారీ నష్టాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి విత్తించాలని రైతులకు సూచించారు. విత్తనాల కొనుగోలు సమయంలో బిల్ తీసుకోవడం ద్వారా భవిష్యత్‌లో సమస్యలు ఎదురైనపుడు చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండి నకిలీ విత్తనాల మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏఓ వ్యవసాయ శాఖ అధికారి సెటర్జీ సూచించారు...

# దూపల్లి హైస్కూల్‌లో చట్టాలపై అవగాహన శిబిరం

**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 10(డీడీ9 వార్త) :**

రెంజల్ మండలంలోని దూపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోధన్ డివిజన్ ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ ఆశన్న విద్యార్థులకు చట్టాలు, భద్రతా నిబంధనలు, సైబర్ నేరాలపై సోమవారం అవగాహన కల్పించారు. విద్యార్థులను సోషల్ మీడియా వేదికల్లో జాగ్రత్తగా ఉండమని, 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలురు బైక్‌లు నడపకూడదని, హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవ రెడ్డి, పి.టి.యు అధ్యక్షులు సోమలింగం గౌడ్, రెంజల్ పోలీస్ అధికారులు, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, సునీత, ఉపాధ్యాయులు వెంకట లక్ష్మి, కృష్ణ, ప్రభాకర్, రాజేశ్వర్, రాములు పాల్గొన్నారు.





# జీతాలు ఆలస్యం చేసే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

- **ఆర్‌జీ–3 పరిధిలో కార్మికుల సమస్యలపై బండారి కిరణ్‌రెడ్డి విజ్ఞప్తి**

**పెద్దపల్లి, నవంబర్ 10(డీడీ9 వార్త):**

సింగరేణి ఆర్‌జీ-3 పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు ప్రతి నెల 7వ తేదీలోపు చెల్లించాలి అనే సింగరేణి సర్క్యులర్ ఉన్నప్పటికీ, కొంతమంది కాంట్రాక్టర్లు 15వ తేదీ వచ్చినా జీతాలు చెల్లించడం లేదని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో ఐఎన్‌టీయుసీ కాంట్రాక్ట్ వర్కర్స్ ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్ జనరల్ సెక్రటరీ బండారి కిరణ్‌రెడ్డి ఆర్‌జీ-3 జీఎం సుధాకర్‌రావు ను సోమవారం కలసి విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

కాంట్రాక్టర్లు సర్క్యులర్‌ను పట్టించుకోవడం లేదని, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు. తక్షణం జీతాలు చెల్లించేలా కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా, భవిష్యత్తులో ఇలాంటి ఆలస్యాలు జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని బండారి కిరణ్‌రెడ్డి డిమాండ్ చేశారు.



# బోధన్‌లో బీడీఎస్ఎఫ్ కొత్త డివిజన్ కమిటీ ఏర్పాటు

**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 10(డీడీ9 వార్త) :**

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి సంఘం బోధన్ డివిజన్ జనరల్ బాడీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశం మొత్తం 24 మంది విద్యార్థులతో కూడిన నూతన బీడీఎస్ఎఫ్ బోధన్ డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా సౌజన్య, సాయి వివేక్, ఉపాధ్యక్షులుగా జ్యోతి, సంతోష్, దీపక్, సహాయ కార్యదర్శులుగా స్వాతిక, దినేష్, రోజా, కోశాధికారిగా డాన్, ప్రచార కార్యదర్శులుగా అన్నం, నరేందర్ ఎంపికయ్యారు. కమిటీ సభ్యులుగా అశ్విత, కీర్తన, దీపక్, హాని స్రవంతి, సాయి, వర్ధన్, సుప్రియ, శిరీష, గంగోత్రి, సాయిబాబా, మహేష్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సంజయ్ తలారే మాట్లాడుతూ నూతన కమిటీ బోధన్ డివిజన్ కేంద్రంగా విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేస్తుందని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని, బీడీఎస్ఎఫ్ లక్ష్యాల సాధనలో ప్రతి సభ్యుడు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కంబ్లే లాలు, కళ్యాణ్, సంజు, మంగేష్ తదితరులు పాల్గొని కొత్త కమిటీ సభ్యులను అభినందించారు.

# విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ పోటీలు

- **విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మండల విద్యాశాఖ అధికారి**

**బోనకల్,నవంబర్10,(డిడి9 వార్త):** టీ శాట్ తెలంగాణ స్టేట్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఖమ్మం జిల్లా పిలుపు మేరకు సోమవారం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయిలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం,క్విజ్ పోటీలు నిర్వహించారు,ఈ ఈ పోటీలకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.అన్ని పోటీలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని అందరికీ సర్టిఫికెట్ల ప్రధానం చేశారు.ఈ సంధర్భంగా ఆయన పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం ద్వారా రచన,మాట్లాడే నైపుణ్యాలను మెరుగుపడతాయని అన్నారు, సృజనాత్మకత,విద్యా నైపుణ్యాలను పెంచవచ్చునని అన్నారు. ఇప్పటినుంచే పోటీతత్వాన్ని అలవర్చుకుంటారన్నారు.ఈ కార్యక్రమాన్ని టీఎస్ జిహెచ్ఎంఏ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొనకండ్ల భాగ్యలక్ష్మి,దాసరి సునీల్ కుమార్ ఆధ్వర్యంలోనిర్వహించారు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీ కి జోహార్లు

- **సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)**

**మణుగూరు , నవంబర్ 10 డి డి 9 వార్త ,**

ప్రజా వాగ్గేయకారుడు,తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణ పల్లె పాటకు, ప్రజా గీతానికి తీరనిలోటని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి అన్నారు. అందెశ్రీ మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి, ఆయన తోటి వాగ్గేయకారులకు సానుభూతి తెలియజేశారు. అందెశ్రీ శ్రామిక వర్గం నుంచి ఎదిగిన ప్రజాగేయ రచయిత, ప్రజా పాటకు ఒక ప్రతినిధి, దిక్కార కవి, పాటను ప్రభువుల మెప్పునకు అప్పగించని కవి, పేదరికం భరించిన ప్రజాపాటకు చిరునామాగా నిలిచిన కవి, అరుదైన పాట గాడు అని అన్నారు. మాయమైపోతున్న మనిషిని పట్టుకు రావాలని తపించినవాడు, కొమ్మ చెక్కితే బొమ్మరా... కొలిచి మొక్కితే అమ్మ రా అని తాత్వికతను చాటిన వాడు. తెలంగాణ మట్టి పరిమళాలను, పోరాట గాథలను పట్టి చెప్పిన మట్టి మనుషుల కవి అన్నారు. శ్రమజీవి జీవితం నుంచి ఆవిర్భవించిన ప్రజా గీతా కారుడు అందెశ్రీకి విప్లవ జోహార్లు అర్పించారు...

# అందెశ్రీ మృతి సాహిత్య లోకానికి తీరని లోటు : ఎమ్మెల్యే



**మణుగూరు/నవంబర్ 10 DD9 వార్త**

తెలంగాణ కవి అందెశ్రీ మృతి పట్ల పినపాక ఎమ్మెల్యే పాయం.వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందెశ్రీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ"రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది గొంతుకై నిలిచిందని పేర్కొన్నారు.






# మెగా జాబ్ మేళా

- **--యువత సద్వినియోగం చేసుకోవాలని విలేకరుల సమావేశంలో తెలిపిన పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు...**

**మణుగూరు/నవంబర్ 10(డి డి 9 వార్త(ప్రతినిధి)**

మణుగూరు మండలం ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మణుగూరు సింగరేణి సంస్థ వారి ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు సారధ్యంలో ఈనెల 19 (బుధవారం) ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ, మణుగూరు నందు హైదరాబాద్, బెంగళూరు, వంటి నగరాలకు చెందిన 100కి పైగా కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాకు హాజరవుతారని, మణుగూరులో 4,000 మంది పై చిలుకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని పాయం వెంకటేశ్వర్లు వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగ యువతకు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం,జాబ్ మేళా కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. పినపాక నియోజకవర్గ యువత యొక్క అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, బీఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంబీఏ ఎంసీఏ పోస్ట్ పోస్ట్ గ్రాడ్యుయేట్, చదివిన విద్యార్థిని విద్యార్థులు, ట్రాన్స్ జెండర్స్, చెవిటి మూగ దివ్యాంగులకు కూడా అవకాశం కల్పించబడును, పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. మెగా జాబ్ మేళాకు హాజరు కావలసిన వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. HR HELPLINE నెంబర్ : 9640208140,9032828140.

ఈ కార్యక్రమంలో జిఎం మణుగూరు దుర్గం రామచందర్ , ఎస్ ఓ టు జిఎం బి ,శ్రీనివాసచారి , ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏజీఎం సేఫ్టీ డి వెంకట రామారావు, ఏజిఎం ఐ ఈ డి సిహెచ్ రాంబాబు, డి జి ఎం పర్సనల్ ఎస్ రమేష్, డి జి ఎం సివిల్ బి శివ ప్రసాద్, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ గారు, టౌన్ అధ్యక్షులు శివ సైదులు గారు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి గారు, మహిళ మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య గారు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ గారు, కరకగూడెం మండల అధ్యక్షులు ఎక్బాల్ హుస్సేన్ , 14 టైర్ టిప్పర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి , శివాలయం చైర్మన్ బాబు , మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా , మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

- **కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, వాతావరణ పరిస్థితులను రైతులకు తెలియాలి.**
- **వచ్చే మూడు,నాలుగు వారాలు అప్రమత్తంగా ఉండి ధాన్యం, పత్తి, సోయా, పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి.**
- **రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కామారెడ్డి,నవంబర్ 10(డిడి9 వార్త) :**

సెక్రటేరియట్ హైదరాబాద్ నుండి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల,సహకార,సంబంధిత అధికారుల తో ధాన్యం,కాటన్, సోయా, కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లు సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం, పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని, వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, వాతావరణ పరిస్థితులను రైతులకు తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంచాలని, కేంద్రాలలో ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీస్, గన్ని సంచులు, తార్పాలిన్లు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని, సూచించారు, వచ్చే మూడు నాలుగు వారాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, అంశాలపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు, పూర్తిస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ధాన్యం సేకరణ కొనుగోళ్ల విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలని వరి ధాన్యం కొనుగోలు లో రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 187 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో 233, ఐకెపి ఆధ్వర్యంలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పురోగతి తీరు పై ఆరా తీసి గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ,జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు,drdo పిడి సురేందర్, వ్యవసాయ శాఖ అధికారి మోహన్, dco రామ్మోహన్, డిఎం జ్యోతి, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ రహదారి ప్రాజెక్టుల భూ సేకరణపై కలెక్టర్ సమీక్ష

- **భూ సేకరణ త్వరిత గతిని పూర్తి చేసి రైతులకు నష్ట పరిహారం త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలి.**
- **జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి,నవంబర్ 10(డిడి9 వార్త) :**

జాతీయ రహదారి (NH) ప్రాజెక్టుల భూసేకరణ పనుల పై సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం లో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ (రెవెన్యు) విక్టర్,

సబ్ కలెక్టర్ కిరణ్మయి,ఆర్డీఓ ఎల్లారెడ్డి పార్థ సింహా రెడ్డి సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, NH (R&B) , తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో భూసేకరణ ప్రగతి, నష్టపరిహారం చెల్లింపుల స్థితి, సంబంధిత అంశాల పై సమీక్ష నిర్వహించారు.మెదక్ టు ఎల్లారెడ్డి పరిధిలో జరుగుతున్న జాతీయ రహదారి NH-765D ప్రాజెక్టు కింద మెదక్ నుండి ఎల్లారెడ్డి వరకు (ప్యాకేజ్ 1) అవార్డ్స్ పూర్తి కావడం జరిగిందనీ, సంబంధిత రైతులకు నష్ట పరిహారం త్వరగా చెల్లించేలా, అలాగే ఎల్లారెడ్డి నుండి రుద్రూర్ వరకు (ప్యాకేజ్ 2) కి సంబంధించి భూ సేకరణ త్వరిత గతిని పూర్తి చేసి రైతులకు నష్ట పరిహారం త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ సమావేశంలో DE ప్రవీణ్ కుమార్, AE వినోద్,,AEమనోహర్ , DE నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# బజార్ హత్నూర్ రోడ్డుపై 5 గంటల గ్రామస్తుల ధర్నా, బైటాయింపు

- **ఎడ్ల బండిని డీకొట్టిన వ్యక్తిని కఠినంగా శిక్ష వేయాలి**
- **బాధితులకు న్యాయం చేయాలనిపలువురు గ్రామస్తుల డిమాండ్.**

**బజార్ హత్నూర్, నవంబర్, 10,(డి డి 9 వార్త):-**

జిల్లా బజార్ హత్నూర్ మండలంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బజార్ హత్నూర్

మండలంకు చెందిన కానిందే రత్న (48)రిమ్స్లో చికిత్స పొందుతూ సోమవారం రోజు మృతి చెందింది. ఆమె కుమారుడు లక్ష్మన్ (24)గాయాలు అయినవి, కాలు విరిగింది.అతను వ్యవసాయం పనులు చేయుటకు ఒక్కడే పెద్ద దిక్కుతల్లీ మృతి, తండ్రి గంగయ్య రోగస్తుడు,ఇంకో ఇద్దరు కొడుకులు రాము (24), గణేష్(20)లుచదువుకుంటున్నారు.

కూతురు గంగా పెద్దది పెళ్ళై అత్త వారింటిలో ఉంటుంది. బాధితుల కుటుంబం వర్త మన్నూర్ అయినప్పటికీ బజార్ హత్నూర్లోవ్యవసాయం భూమి ఉన్నందున ఇక్కడే ఉంటూ వ్యవసాయం చేసుకొని ఉంటున్నారు.ఇదే క్రమంలో ఆదివారం వ్యవసాయం పనులు చేసుకొని ఎడ్ల బండిని తోలుకొని తల్లీ, కొడుకు తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో ప్రమాదం సంబవించింది.ఇచ్చోడ వైపు నుంచి బజార్ హత్నూర్ వస్తున్న తెల్లకారు నడుపుతూ వస్తున్న తర్డపు ప్రదీప్ అనే వ్యక్తి ఎడ్ల బండిని దీకొట్టాడు.

**ఎడ్లకు గాయాలు అయ్యాయి.**

బండి కుప్ప కూలింది. ఈ నేపథ్యం లో సోమవారం రోజు మృతి చెందిన మహిళను అంబులెన్సులో పోలీస్ ఎస్కార్ట్ ద్వారా బజార్ హత్నూర్ కు తేగా అప్పటికే బజార్ హత్నూర్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కానిందే రత్న కుటుంబ, సభ్యులు, బంధువులు, పలువురు గ్రామస్తులు ముందుగానే పగలు 2గంటలకు ఇచ్చోడ, సోనాల అంతర రాష్ట్ర రోడ్డు పై జవహర్ నగర్ వెళ్లే కాలనీ మూల మలుపు వద్ద ధర్నాకు దిగారు. బాధితులకున్యాయంజరిగే వరకు ఇక్కడ నుంచి కదిలేది లేదు. అంబులెన్సు ను పోనిచ్చేది లేదని, భీష్మించుకొని మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు కూర్చొని రాకపోకలు జరుగకుండాఆపివేశారు.సాయంత్రం 6.30గంటల వరకు ఈఆందోళనకొనసాగింది.బాధితుల బంధువుల రోదనలు పలువురిని కల్చి వేసింది. నిందితుని పోలీసులు ముందుగానే అదుపులోకితీసుకొన్నారు.బజార్ హత్నూర్ లో ఈ సంఘటన మేరకు ఆదిలాబాద్డి ఎస్ పి జీవన్ రెడ్డి, సీఐ బండారి రాజు,బజార్హత్నూర్,బోథ్, గుడిహత్నూర్,నేరడి గొండ ఎస్ ఐ లు, సుమారు 60 మంది పోలీసులను ఇక్కడ మొహరించారు.ఈ ఉద్రిక్తతను చల్ల బరుచుటకు బాధితులనుఓదార్చుటలో పోలీస్ శాఖ సమ్న మాయంతో వ్యవహరించారు. నిందితునికి కఠినమైన శిక్ష పడేట్టు కేసులు పెట్టిన్యాయం చేస్తానని డి ఎస్ పి, సీఐ, ఎస్ ఐ లు హామీలు ఇవ్వడం తో చిట్టచివరికి బాధితులు శవంను ఇంటికి తీసుకెళ్లి సంప్రదాయం ప్రకారందహన సంస్కారంలు చేశారు. అంత్యక్రియలు పూర్తి అయ్యేవరకు పోలీసులు ఉండిబందోబస్తు చర్యలుతీసుకొన్నారు. నిందితుడు ప్రదీప్ పై కేసునమోదు చేసి రిమాండ్ కుపంపినట్లు పోలీసులు తెలిపారు.

# రియల్ ఎస్టేట్ కబ్జాపై పోరు: సబ్ కలెక్టర్‌కు వినతి

**నిజామాబాద్, నవంబర్ 10(డీడీ9 వార్త) :**

ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమాలకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి తీగల నర్సారెడ్డిపై న్యూ డెమోక్రసీ పార్టీ తిరుగుబాటు జెండా ఎగురవేసింది. పార్టీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దాసు నేతృత్వంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.

అనంతరం సబ్ కలెక్టర అభిగ్యాన్ మాల్వియాను కలిసిన దాసు పేదలకు దక్కాల్సిన భూమిని నర్సారెడ్డి కబ్జా చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఆక్రమిత స్థలాన్ని తక్షణమే స్వాధీనం చేసుకుని, అక్కడ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి నిరుపేదలకు అందించాలిని డిమాండ్ చేశారు. అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు అరికట్టకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని దాసు హెచ్చరించారు.






# మెంట్రాజ్ పల్లిలో సూపర్ బ్రెయిన్ యోగా శిక్షణ

**నిజామాబాద్, నవంబర్ 10(డీడీ9 వార్త) :**

డిచ్ పల్లి మండలంలోని మెంట్రాజ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూపర్ బ్రెయిన్ యోగా పై ప్రత్యేక శిక్షణ శిబిరం గుంజీళ్ళ అంతర్జాతీయ ప్రచారకులు, రాష్ట్ర అవార్డు గ్రహీత అందె జీవన్ రావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఆయన సూపర్ బ్రెయిన్ యోగా ప్రాముఖ్యతను వివరించారు. దీన్ని మెదడును చురుకుదనం చేసే వ్యాయామంగా, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, సమస్య పరిష్కారం, సృజనాత్మకత, మానసిక సమతుల్యతలను పెంపొందించే పద్ధతిగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా ప్రాక్టీస్ చేశారు. పాఠశాలల్లో గుంజీళ్లు తీయడం శిక్షగా కాకుండా శిక్షణగా పరిగణించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ శిక్షణ విద్యార్థుల మెదడు చురుకుదనం, మానసిక స్థిరత్వం మరియు సమగ్రాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు ఆడెపు సుదర్శన్, కృష్ణ, పుష్ప, జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయుడు వేణు గోపాల్ పాల్గొన్నారు.



# అందెశ్రీకి గొల్లగూడెం కాంగ్రెస్ ఘన నివాళి

**అశ్వాపురం నవంబర్ 10 (డిడి9 వార్త )**

తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత, పద్మశ్రీ అవార్డు గ్రహీత, కీ.శే. శ్రీ అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, గొల్లగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గొల్లగూడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. ఈ నివాళులర్పించే కార్యక్రమంలో గొల్లగూడెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పొడియం అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భూతం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు తోట సత్యనారాయణ, బొబ్బాల నాగేశ్వరరావు, బొబ్బాల వీరన్న, కమ్మాల యాకయ్య, బొబ్బాల కృష్ణ, మర్రి నాగరాజు, బోక్సిం రవికుమార్, బొబ్బాల సీతారాములు, బారి రామకృష్ణ, వీరబోయిన మల్లయ్య, రాసాల వెంకన్న, పాల్గొన్నారు.

# రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ అధ్యక్షుడిగా దినేష్ పాటిల్

**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 10(డీడీ9 వార్త) :**

రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా బోధన్‌కు చెందిన జి. దినేష్ పాటిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ మినర్వా కాఫీ షాప్‌లో జరిగిన సంఘం కేంద్ర కమిటీ సమావేశంలో 2025-2027 రెండేళ్ల కాలానికి నూతన రాష్ట్రకమిటీని నియమ నిబంధనల ప్రకారం ఎన్నుకున్నారు. హైకోర్టు న్యాయవాదిగా, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడిగా ఉన్న దినేష్ పాటిల్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల బోధన్ మండల వీరశైవ సమాజ్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. సమాజ అభివృద్ధి, యువత ప్రోత్సాహం కోసం ఆయన విశేష కృషి చేస్తారని సంఘ సభ్యులు విశ్వాసం వ్యక్తం చేశారు



## మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

- **సస్పెండ్ చేయకపోతే ఉద్యమం తప్పదు: మద్దెల దినేష్**

**పెద్దపల్లి, నవంబర్ 10(డిడి9 వార్త):**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని మైసమ్మ గుడులను కూల్చివేసిన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. గుడుల కూల్చివేత మత విశ్వాసాలపై సంస్కృతిపై, నమ్మకంపై దాడి అని అన్నారు.ఈ ఘటన వెనుక ఉన్న ప్రధాన కారకులెవరో ఉన్నతాధికారులు బహిర్గతం చేయాలని పేర్కొన్నారు. ఐకమత్యానికి ప్రతీక అయిన ఖని పారిశ్రామిక ప్రాంతం లో అధికారులే మత ఘర్షణలు సృష్టించేలా వ్యవహరించడం బాధాకరమని అన్నారు.

మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులను తక్షణ సస్పెండ్ చేసి

పూర్తిస్థాయి విచారణ చేయాలని పేర్కొన్నారు. లేని పక్షం లో ప్రజా ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

## రైతులపై తేనెటీగల ఆకస్మిక దాడి

- **20 మందికి గాయాలు..**

**నవంబర్ 10 డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

తేనెటీగల దాడిలో 20 మంది రైతులు గాయపడిన సంఘటన వెంకటాపురం మండలం పాత్రపురం గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే సోమవారం రైతులు తమ దినచర్యలో భాగంగా పాత్రాపురం గడ్డమీద గల మిర్చి చేలలో తమ పనిలోని నిమగ్నమై ఉండగా సుమారు 12 గంటలకు ప్రాంతంలో ఒక్కసారిగా సమీప చెట్టు నుండి లేచిన తేనెటీగలు రైతులపై దాడి చేశాయి.. ఈ దాడిలో 20 మందికి పైగా గాయాలు అవ్వగా.. తీవ్రంగా గాయపడిన 12 మందిని, తోటి రైతులు హుటాహుటిన వెంకటాపురం ప్రాథమిక వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో డాక్టర్ ఉదిస్టార్ మరియు సిబ్బంది గాయపడిన రైతులకు సత్వర చికిత్సలు అందజేశారు. గాయపడిన రైతులు అందరూ కోలుకున్నారని... ఎవరికి ఎటువంటి అపాయం లేదని డిడి 9 తో వైద్యాధికారి తెలిపారు.







# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

- **సమిష్టిగా ఉండి సమస్యలపై పోరాడాలి**
- **ఇండ్ల స్థలాలు ఇండ్లు సాధించుకోవాలి**
- **జర్నలిస్టుల సంక్షేమమే టీడబ్ల్యూజే ఎఫ్ ప్రధాన లక్ష్యం**
- **రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్**



**భూపాలపల్లి బ్యూరో నవంబర్ 10 ( డిడి 9 వార్త )**

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలనీ, సమిష్టిగా ఉండి... సమస్యలపై పోరాడి ఇండ్ల స్థలాలు, ఇండ్లు సాధించుకోవాలనీ,జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన లక్ష్యం అని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.వెంకటేశ్వర్లు తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. జర్నలిస్టులకు జీతభత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని , జర్నలిస్టు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి కుటుంబానికి మీడియా అకాడమీ నుండి కేవలం లక్ష రూపాయలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నారని ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . మృతిచెందిన జర్నలిస్టు భార్యకు కేవలం 3వేల పెన్షన్ అందిస్తున్నారని ఇకనుండి 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జారీ చేసిన హెల్త్ కార్డులు పనిచేయకుండా పోయాయని పని ఒత్తిడి వలన అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యం పాలవుతురనితెలిపారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు గాలిలో దీపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టుల కు ఆక్రిడిటేషన్ కార్డ్స్ అందించటం లో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు నివేశ స్థలాలను సంబంధించి పాలసీ ప్రకటించి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీడియా గడ్డు పరిస్థితులను అవగాహన చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన బాధ్యత జర్నలిస్టు యూనియన్ల భుజస్కందాలపై ఉందన్నారు. జర్నలిస్టు సమస్యల సాధన కోసం యూనియన్లకు అతీతంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని,రానున్న రోజులలో మీడియాస్థితిగతులు మరింత జటిలంగా మారనున్నాయని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు సాధించేవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులంతా సమన్వయంతో సమిష్టిగా ఉండాలని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని సూచించారు. జిల్లా కమిటీల లో ఉన్న బాధ్యులు, సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, అదే విధంగా బాధ్యతతో వ్యవహరించి స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అందరూ ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. సమన్వయంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వరరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతల కుమార్ యాదవ్, గాదె రమేష్, కోశాధికారి మండల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కొండ్ర రమేష్, జాయింట్ సెక్రటరీలు తూటిచెర్ల దుర్గయ్య, సుంకరి శ్రీధర్, సామల ధనుంజయ, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, కార్యదర్శి బండి కమలాకర్, కోశాధికారి ఏనుగుల భాస్కర్, ఉపాధ్యక్షులు తిరుపతి, జిల్లా మీడియా కన్వీనర్ పుల్ల సృజన్, కార్యవర్గ సభ్యులు రహీం పాషా, నామాల రమేష్,మంద జోవర్ధన్, పాల్గొన్నారు.

## ఐటిడిఏ పిఒ,సబ్ కలెక్టర్ ఆదేశాలతో చెత్తను తొలగించిన పంచాయతీ అధికారులు


DD9 వార్త
www.dd9vaartha.in
04 Nov 2025 - Page 11
పారిశుద్ధ్య లోపం భద్రాద్రి కి శాపం

- **డిడి9 వార్త ఎఫెక్ట్**

**భద్రాచలం,నవంబర్ 10,(డిడి9 వార్త):**

భద్రాచలం గోదావరి నది తీరం పై చెత్త గుట్టలు గుట్టలు గా ఉండడం పట్ల డిడి9 వార్త నవంబర్ 3 న పారిశుద్ధ్య లోపం భద్రాద్రికి శాపం వార్త ప్రచురితమైనది ఈ వార్తకి స్పందించిన ఐటిడిఏ పిఒ,సబ్ కలెక్టర్ లు చొరవ తీసుకుని వెంటనే పారిశుద్ధ్య లోపాన్ని సరిదిద్దాలని సంబంధిత పంచాయతీ అధికారులను ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పంచాయతీ సిబ్బంది, గోదావరి నదీ తీరం వెంబడి గుట్టలు గుట్టలుగా పేరుకుపోయిన చెత్తను, వ్యర్థాలను పెద్ద ఎత్తున తొలగించారు. దీంతో భద్రాద్రి తీరం పారిశుద్ధ్యంతో మెరిసింది. పత్రిక కథనం, ఉన్నతాధికారుల తక్షణ చర్యల కారణంగా గోదావరి తీరం శుభ్రంగా మారడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





## రాజంపేట పోలీస్ స్టేషన్ ను జిల్లా SP రాజేష్ చంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు

**కామారెడ్డి,నవంబర్ 10(డిడి9 వార్త) :**

జిల్లా పోలీస్ అధికారి రాజేష్ చంద్ర, రాజంపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా రోల్ కాల్‌ను పరిశీలించి, సిబ్బందికి క్రమశిక్షణ, సమయపాలనపై సూచనలు చేశారు.

అధికారుల సూచనలు సిబ్బందికి సమర్థంగా చేరుతున్నాయా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

ఆస్థి నేరాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తూ, స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు మరింతగా పెంచాలని ఆదేశించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ లో ప్రతి పోలీసు సిబ్బంది చురుకుగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, నవంబర్ 10, (డిడి9 వార్త):** భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచారు. సోమవారం నాడు భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఇద్దరు లబ్ధిదారులకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా అందించారు.

భూక్య బాలు, దుమ్ముగూడెం మండలం రూ. 56,000/

సంక మౌనిక, ద్వారకా నగర్ రూ. 60,000/ చెక్కులను అందజేశారు.

ప్రభుత్వ సాయాన్ని సకాలంలో తమకు అందేలా చేసినందుకు గాను, లబ్ధిదారులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. నిత్యం ప్రజలకు సేవ చేస్తూ, నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ఆయన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, నవాబ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: ఐటీడీఏ పీవో బి. రాహుల్

- **గిరిజన దర్బార్‌లో అధికంగా పోడు భూముల సమస్యలపై అర్జీలు**

**భద్రాచలం, నవంబర్ 10, డిడి9వార్త:** మారుమూల ఆదివాసి గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాల సమస్యలను, వారికి అందవలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే విషయంలో సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్కు వివిధ ఆదివాసి గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. తన పరిధిలోని వాటిని తక్షణమే పరిష్కరించి, మిగిలిన వాటిని సంబంధిత శాఖలకు పంపారు. గిరిజన దర్బార్‌లో అందిన దరఖాస్తులలో అధిక శాతం పోడు భూముల సమస్యలు, పోడు పట్టాలలో పేరు మార్పులు, నూతన పోడు పట్టాల మంజూరు కొరకు ఉన్నాయి. వీటితో పాటు, రైతుబంధు రుణాలు, ఎంఎస్ఎంఈ పథకం ద్వారా సబ్సిడీ రుణాలు, కొత్త మత్స్యకార సొసైటీల అనుమతులు, వ్యవసాయానికి సౌర గిరి జల విద్యుత్, త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం, వ్యక్తిగత జీవనోపాధి రుణాలు, ఉపాధి శిక్షణలు, దీర్ఘకాలిక రోగాలకు ఆర్థిక సహాయం వంటి పలు సమస్యలపై గిరిజనులు అర్జీలు సమర్పించారు. అందిన దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఐటీడీఏ పీవో బి. రాహుల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్సిఓ గురుకులం అరుణ కుమారి, తదితర యూనిట్ అధికారులు పాల్గొన్నారు.





# ఐటీడీఏ ఏఏఓ ఎస్.కె. కరీం కు నివాళి

- **"కరీం సేవలు మరువలేనివి" - ఐటీడీఏ పీఓ బి. రాహుల్**

**భద్రాచలం నవంబర్ 10 ( డిడి9 వార్త )** వృత్తిపట్ల అకుంఠిత దీక్షతో, ఉద్యోగమే దైవంగా భావించి విధులు నిర్వహించిన ఐటీడీఏ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ (ఏఏఓ) ఎస్.కె. కరీం ఆకస్మిక మరణం చాలా బాధాకరమని ఐటీడీఏ పీఓ బి. రాహుల్ అన్నారు. అనారోగ్యంతో తన స్వగృహంలో చికిత్స పొందుతూ శనివారం నాడు ఆయన పరమపదించారు.

సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో యూనిట్ అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పీఓ రాహుల్ మాట్లాడుతూ, కరీం గిరిజన సంక్షేమ శాఖలో దాదాపు 28 సంవత్సరాలుగా గిరిజనుల కోసం సేవలందించారని కొనియాడారు. ముఖ్యంగా, 18 సంవత్సరాలు సర్వీస్ ఐఏఎస్‌ల వద్ద సీసీగా పనిచేసి అధికారుల మన్ననలు పొందారని గుర్తు చేసుకున్నారు. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా, ఆయన అందించిన సేవలు గుర్తుండిపోతాయని పీఓ తెలిపారు. ఉట్నూర్ ఐటీడీఏ ద్వారా ప్రభుత్వపరంగా ఆయనకు రావలసిన బెనిఫిట్స్ సకాలంలో అందించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సంతాప సభలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్ సి ఓ అరుణకుమారి, డిప్యూటీ డిఎంహెచ్వో చైతన్యతో పాటు ఇతర యూనిట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా లింగాపూర్‌లో అడికేశ్ లింగమయ్య స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

**బాన్సువాడ,(కోటగిరి),నవంబర్ 10(డిడి9 వార్త) :** బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి మండలం లింగాపూర్ గ్రామంలో నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ అడికేశ్ లింగమయ్య స్వామి దేవాలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. గ్రామమంతా భక్తి శ్రద్ధలతో మోగిన మంగళధ్వానాలతో మార్మోగిపోయింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ,గ్రామాల ఆధ్యాత్మిక అభివృద్ధితో పాటు సామాజిక ఐక్యత పెరగడం సంతోషకరం ఈ ఆలయం భక్తులకి ఆధ్యాత్మిక ప్రేరణనిస్తుందని నమ్ముతున్నాను అన్నారు.ఆలయ నిర్మాణ దాత, కమిటీ అధ్యక్షులు శ్రీ ముమ్మలనేని రాజశేఖర్ ఆయన అభినందనలు తెలుపుతూ, వారి సేవా తపనను ప్రశంసించారు .ఈ కార్యక్రమంలో కోటగిరి మండలంలోని ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించబడింది.



# బీర్కూరు మండలంలో గృహలక్ష్మి లబ్ధిదారుల ఆవేదన

**బాన్సువాడ,(బీర్కూరు),నవంబర్ 10(డిడి9 వార్త):** గత ప్రభుత్వ కాలంలో గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు నిర్మించుకున్న బీర్కూరు మండలంలోని పలువురు లబ్ధిదారులు తమకు ఇప్పటివరకు ఆర్థిక సాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.2023లో ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేసినప్పటికీ, గత ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని వారు ఆరోపించారు. తాము అర్హులమని నిర్ధారించే మంజూరు పత్రాలు చేతబట్టి లబ్ధిదారులు శనివారం ఎమ్మార్వో,ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్ భుజంగరావు,మండల అభివృద్ధి అధికారిని శ్రీనిధికి వినతిపత్రాన్ని సమర్పించారు.ఇళ్ల నిర్మాణానికి చేసిన వ్యయాన్ని భరించలేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద మంజూరైన మూడు లక్షల రూపాయలను తక్షణం విడుదల చేయాలని వారు అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో మహిబూబ్ గృహలక్ష్మి లబ్ధిదారులు ఉన్నారు.

